ఆలయాలను దర్శించుకున్న కేంద్ర మంత్రి

జోగుళాంబ ఆలయ సన్నిధిలో కేంద్ర మంత్రి

అలంపూర్/ఇటిక్యాల, జనవరి 9: బీచుపల్లిక్షేత్రంలోని అంజన్న, దక్షిణ కాశీగా పేరుగాంచిన అలంపూర్ క్షేత్రంలోని జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యపాల్ సింగ్ భఘుల్ మంగళవారం దర్శించుకున్నారు. ఏపీలో వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తూ.. మార్గమధ్యంలో అలంపూర్ క్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పాలక మండలి చైర్మన్ చిన్నకృష్ణయ్యనాయుడు, ఈవో పురేందర్‌కుమార్, అర్చకులతో కలిసి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఉభయ ఆలయాలను దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. దర్శనానంతరం మంత్రికి శేషవస్త్రాలు సమర్పించి దేవస్థానం తరపున జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి జ్ఞాపికలను అందజేశారు. ఆలయాల అభివృద్ధికి చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కేంద్రం పరిధిలో ఉన్నవాటికి నివేదిక పంపాలని సూచించారు. చాలాకాలంగా తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తల నెలసరి వేతనాల పెంపునకు కృషి చేస్తామని ఆరోగ్యశాఖ సిబ్బందికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీవో చంద్రకళ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, తాసీల్దార్ మంజుల, ఆర్ఐ శ్రీవాణి, సీఐ రాజు, ఎస్సై బాలరాజు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నివాళులర్పిస్తున్నఅల ంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అయిజ రూరల్, జనవరి 9: మండలంలోని తూంకుంటకు చెందిన ఏసన్న(70) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గ్రామానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులుగౌడ్,న ర్సింహారెడ్డి, తిప్పన్న, రాముడు, పల్లయ్య, వెంకటేశ్, కృష్ణ ఉన్నారు.

వందశాతం పూర్తిచేసేలా చూడాలి

ఖిల్లాఘణపురం, జనవరి 9 : ఎఫ్ఎల్ఎన్, ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ అమలు వందశాతం పూర్తిచేయాలని డీఈవో యుగంధర్ అన్నారు. మండలంలోని రుక్కన్నపల్లి, సోలీపూర్, బొడగట్టుతండా, మల్కిమియాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆయన సందర్శించారు. ముందుగా ఎఫ్ఎల్ఎన్ అమలులో భాగంగా లెసన్ ప్లాన్, పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్‌ని అసైన్మెంట్ చేయాలని సూచించారు. విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు వర్క్ బుక్ కరెక్షన్ చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులుఉ న్నారు.

ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్‌కు విద్యార్థుల ఎంపిక

కిక్ బాక్సింగ్ పోటీలకుఎం పికైనమా మిడిమాడ పాఠశాల విద్యార్థినులు

ఖిల్లాఘణపురం, జనవరి 9 : ఈ నెల 20, 21న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరుగనున్న ఖేలో ఇండియా మహిళల కిక్‌బాక్సింగ్ లీగ్ పోటీలకు మండలంలోని మామిడిమాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన వైష్ణవి, ఐశ్వర్య, దివ్య, భార్గవి, వైష్ణవి, సింధు, నందిని, నిహారికలు మ్యూజికల్ ఈవెంట్‌లో పోటీ పడనున్నట్లు పీటీ శారద తెలిపారు. ఖేలో ఇండియా మహిళా కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులను సర్పంచు మోహన్, హెచ్ఎం భాస్కర్, కరాటే మాస్టర్ శివకృష్ణ ఉపాధ్యాయులురవి శంకర్, విష్ణువర్ధన్‌రెడ్డి అభినందించారు.

భార్యాపిల్లలు దూరమయ్యారని ఆత్మహత్యాయత్నం

గోపాల్‌పేట, జనవరి 9 : భార్యాపిల్లలు దూరమై ఒంటరినైయ్యాననే మనస్తాపానికి గురై భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన రేవల్లి మండలకేంద్రంలో మంగళవారం చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు మండల కేంద్రానికి చెందిన మ్యాదరమోని శివకు లింగాల మండలం క్యాంపు రాయారం గ్రామానికి చెందిన శారదతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. భార్యాభర్తల మధ్య తగాదాలు ఏర్పడటంతో కొంతకాలంగా వీరు దూరంగా ఉంటున్నారు. శారద ఆమె తల్లి, పిల్లలతో కలిసి హైదరాబాద్ ఉంటూ అక్కడే ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ పిల్లలను పోషిస్తుంది. భార్య పిల్లలకు దూరమై ఒంటరినైయ్యాననే బాధతో తీవ్రమనస్తాపానికి గురైన శివ మంగళవారం ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్య చేసుకునే ముందు తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు, పలుమార్లు తన సమస్యను గ్రామపెద్దలు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని, ఆత్మహత్యకు తన భార్యే కారణమంటూ ఓ వీడియో చేసి, వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేశాడు. ఇది చూసిన కొందరు హుటాహుటిన అతని ఇంటి వద్దకు వెళ్లారు. అప్పటికే పురుగుల మందు తాగి ఉండటంతో వారు చికిత్స కోసం అతడిని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. దీనిపై ఎస్సై శివకుమార్‌నువి వరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ప్రముఖ MK హాస్పిటల్, న్యూటౌన్, మహబూబ్‌నగర్ నందు రిసెప్షన్ నిస్ట్, ఫార్మసిస్ట్, హౌస్ కీపింగ్, నర్సింగ్ స్టాఫ్, మరియు సూపర్‌వైజర్ కావలెను. Cell: 8328035779, 9311080108
NT-MBNR

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

తూతూమంత్రంగా జెడ్పీ సమావేశం

● ఈడబ్లూఐడీసీ అధికారులకు షోకాజ్ నోటీసులు

వనపర్తి, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జెడ్పీ కార్యాలయ సమావేశపు హాల్‌లో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జెడ్పీ సీఈవో రామమహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. మధ్యాహ్నం వరకు ఆరు శాఖలకు చెందిన చర్చ నిర్వహించారు. డీఆర్‌డీఏ, వ్యవసాయం, విద్యాశాఖలకు చెందిన అధికారులు హాజరు కాలేదు. వారి స్థానంలో ఇతర అధికారులు వచ్చి నివేదికలను చదివి వినిపించారు. ఇందులో ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఈడబ్ల్యూఐడీసీ) అధికారులు ఎవరూ లేకపోవడంతో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ షోకాజ్ నోటీస్‌లు ఇవాలని అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా, ఎమ్మెల్యే మేఘారెడ్డి సమావేశానికి హాజరైన 10నిమిషాల తర్వాత ముఖ్యమైన పనులున్నాయంటూ వెళ్లిపోయారు. మధ్యాహ్నం తర్వాత జెడ్పీ చైర్మన్ ఒక్కరే సమావేశాన్ని నడిపించారు.

పలు అంశాలపై చర్చ..

సమావేశంలో రైతుబంధు ఎందుకు రావడం లేదని పెద్దమందడి జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, గొర్రెల పంపిణీ పథకంలో అనేక మంది డీడీలు కట్టి ఎదురు చూస్తున్నారని మదనాపురం జెడ్పీటీసీ కృష్ణయ్య ప్రశ్నించారు. ఇసుక సమస్య ఉందని, ఆన్‌లైన్‌లో బుకింగ్ కావడం లేదని గణపురం జెడ్పీటీసీ సామ్యానాయక్ లేవనెత్తారు. మిషన్ భగీరథ శాఖలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వీపనగండ్ల ఎంపీపీ కమలేశ్వరావ్ లేవనెత్తారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు వహీద్ తనకు పనుల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వడం లేదని కింద కూర్చొని నిరసన తెలిపారు. ఇతర సభ్యులు జోక్యం చేసుకుని సర్దిచెప్పారు.

బ్యాంక్‌లు రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి..

జిల్లాలోని బ్యాంకులు తమ రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. డిసెంబర్ వరకు చేరుకోవాల్సి లక్ష్యాల్లో వెనకబడ్డారని, మార్చిలోపు వేగంగా రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు తప్పనిసరిగా ప్రొటోకాల్ పాటించాలని జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులు సమాచారం ఇవ్వడం లేదని తెలిపారు.

హామీలను అమలు చేస్తాం : ఎమ్మెల్యే మేఘారెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి చెప్పారు. వంద రోజుల గడువులో వీటిని అమలు చేసేలా కార్యాచరణ కొనసాగుతుందన్నారు. గడచిన నెల రోజుల పాలనలో ముఖ్యమైన వాటికి ప్రాధాన్యతనిచ్చేలా కసరత్తు చేశామన్నారు. ఇదిలా ఉండగా, ఎమ్మెల్యే నేరుగా వేదికపైకి వెళ్లి కూర్చోవడంతో ఖిల్లాఘణపురం జెడ్పీటీసీ సామ్యానాయక్ ప్రోటోకాల్ పాటించలేదని, ఎమ్మెల్యే కుర్చీ కింద ఉండగా, పైన ఎలా కూర్చుంటారని ప్రశ్నించారు. అప్పటికే ఎమ్మెల్యే వెళ్లిపోవడంతో చర్చను ముగించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

విద్యార్థులకుమె రుగైన వసతులు కల్పించాలి

● వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, జనవరి 9 : జిల్లాలోని మెడికల్ కళాశాలలో కావాల్సిన వసతులను మెరుగు పర్చాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా మెడికల్ కళాశాల చాంబర్‌లో ప్రిన్సిపాల్ సునందిని, డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్, ప్రత్యేక ప్రోగ్రాం అధికారి సాయినాథ్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే వసతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా వసతి గృహాలను శుభ్రంగా ఉంచాలని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సునందిని మాట్లాడుతూ కళాశాల నిర్మాణాలపై దృష్టి సారించి త్వరగా నిర్మాణాలు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే పేరుతో వసూళ్లకు పాల్పడితే చర్యలు

నియోజకవర్గంలోని కొంతమంది వ్యక్తులు ఎమ్మెల్యే పేరు చెప్పి డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు తనకు సమాచారం వచ్చిందని, ఎవరికీ ఎటువంటి డబ్బులు ఇవ్వదని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గపరిధిలోని కొంతమంది వ్యక్తులు తన పేరు వాడకుంటూ మద్యం దుకాణాలు, రైస్ మిల్లులు, ఇసుక క్వారీల వద్ద వ్యాపారాలు చేసుకునే వారి వద్ద నుంచి వసూళ్లు పాల్పడుతున్నట్లు అభియోగాలు వినిపిస్తున్నాయన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే తనకు ఫిర్యాదు చేయాలని చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. తన సెల్ నెంబర్ 9494216666కు మెసెజ్ చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

చందాపూర్‌ను దత్తత తీసుకున్న ఎమ్మెల్యే

ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం చందాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నానని ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం చందాపూర్‌లో రూ. 10లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామానికి వచ్చే ముందే సాగునీరందించే కెనాల్‌ను పరిశీలించామని, వెంటనే కెనాల్ పనులు ప్రారంభించేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి, సర్పంచ్ చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు త్రిదండి రామానుజ దేవనాథ జీయర్ స్వామి రాక

మల్దకల్, జనవరి 9 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయానికి త్రిదండి శ్రీ మన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి శిష్యులు త్రిదండి రామానుజ దేవనాథ జీయర్ స్వామి బుధవారం వస్తున్నట్లు అమరవాయి వెంకటేశ్వరరెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామిజీ ఆశ్వీరాదం తీసుకోవాలన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో త్రిదండి జీయర్ స్వామి

వనపర్తి టౌన్, జనవరి 9 : జిల్లాకేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి దర్శించుకున్నారు. స్వామివారికి పల్లకీ సేవ, పూజా కార్యక్రమాలు ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రఘు నాథచార్యులు, పూజారులు ప్రవీణాచారి ఉన్నారు.

స్వామివారి పల్లకీసేవలో పాల్గొన్న త్రిదండి జీయర్ స్వామి

విద్యార్థులు పది జీపీఏ సాధించాలి

గట్టు, జనవరి 9: పదో తరగతి విద్యార్థులు మంచి జీపీఏ సాధించాలని ఎంపీపీ విజయ్‌కుమార్ ఆకాంక్షించారు. ఎంపీపీ విన్నూతంగా విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఆయన మండలంలోని చాగదోణ, ఇందువాసిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పరీక్షల సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులందరూ మంచి జీపీఏ సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు ఇది విలువైన కాలమని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువులపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రుక్మతుల్లా, చంద్రశేఖర్, ఎంవీఎఫ్ కోఆర్డినేటర్ సాయికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గమ్యం నీ చేతుల్లోనే..

● అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్

వనపర్తి టౌన్, జనవరి 9 : నీ గమ్యం నీ చేతుల్లోనే ఉందని అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ శ్రమ నీదైతే ఆయుధం నీదవుతుందని , స్వామి వివేకానంద జీవిత చరిత్రలోని కొన్ని అంశాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణయ్య, అధ్యాపకులు రమేశ్, పోచ రవీందర్‌రెడ్డి ఉన్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషి

చిన్నంబావి, జనవరి 9 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆటిజం లిటిల్ ప్లాంట్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ అన్నారు. మండలంలోని గూడెం ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి వాటర్ ట్యాంక్, విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చి మెరుగైన హాజరుశాతం ఉన్న ప్రతి తరగతికీ ఒకరి చొప్పున ప్రోత్సాహకంగా ప్రతి నెలా రూ.1000 అందజేస్తానన్నారు. అనంతరం శివకుమార్‌ను హెచ్ఎం నరేందర్, ఉపాధ్యాయిని రేణుక , విద్యార్థులు సన్మానించారు.

శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

అయిజ, జనవరి 9: శాంతిభద్రత పరిరక్షణకు పోలీసులు నిత్యం ప్రజల వెన్నంటే ఉన్నారనే భరోసా కల్పించడమే ఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశమని ఎస్సై నరేశ్‌కుమార్ పేర్కొన్నారు. ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు మంగళవారం అయిజ పట్టణంలోని ఎస్సీ కాలనీ, సంతబజార్, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, కర్నూల్ చౌరస్తా తదితర ప్రధాన రహదారులు, మేడికొండలో ఆర్ఏఎఫ్ డిప్యూటీ కమాండెంట్ నరేశ్‌కుమార్ బృందంతో ఫ్లాగ్‌మార్చ్ (కవాతు) నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్‌లో ఆర్ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కాంబ్లే వినాయక్ కాశీనాథ్, ఆర్ఏఎఫ్ సిబ్బంది ఉన్నారు.

జోగుళాంబను దర్శించుకున్న కలెక్టర్

అలంపూర్, జనవరి 9: జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర ఆలయాలను కలెక్టర్ బీఎం సంతోష్ కుటుంబసమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. దేవస్థానంవారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. బాలబ్రహ్మేశ్వర, జోగుళాంబ ఆలయాల్లో సంధ్యాసమయంలో మహా మంగళహారతి పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం వారు శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కలెక్టర్ వెంట తాసీల్దార్ మంజుల తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జెడ్పీటీసీ

వడ్డేపల్లి, జనవరి 9: జోగుళాంబ గద్వాల కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బీఎం సంతోష్‌ను వడ్డేపల్లి జెడ్పీటీసీ కాశపోగురాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు శాలువాకప్పి, పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వడ్డేపల్లి మండల అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో కోయిలదిన్నె శేఖర్, జిల్లెడుదిన్నె ప్రకాశ్, రామాపురం లక్ష్మణ్, రవిగౌడ్, వేముల నరేశ్, పెద్దదిన్నె ప్రసంగి పాల్గొన్నారు.

ఆలయంలో గద్వాల కలెక్టర్ సంతోష్ కుటుంబీకులు

రాములోరి అక్షింతలు పంపిణీ

అయిజ/మదనాపురం/గోపాల్‌పేట, జనవరి 9: అయోధ్య రామయ్య అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. మంగళవారం అయిజ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలు, మదనాపురం మండలకేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయానికి రాగా.. ప్రతి గడపకూ అక్షింతలు చేర్చాలనే సంకల్పంతో మండలంలోని వివిధ గ్రామాలు, గోపాల్‌పేట మండలంలోని చాకల్‌పల్లిలో గ్రామస్తులు భజనలు చేసుకుంటూ ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. అయోధ్య రాముడి అక్షింతలను హిందూ ధర్మప్రచార పరిషత్, ఆలయాల కమిటీలు ఊరూరా.. ఇంటింటికీ అక్షింతలను అందజేస్తున్నారు. జైశ్రీరామ్ నినాదాలతో ర్యాలీలు, కలశాలతో శోభయాత్ర నిర్వహిస్తున్నారు. అయోధ్య అక్షింతలకు మహిళలు భక్తిశ్రద్ధలతో మంగళహారతులు పట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలబాలికలు బడికెళ్లాలి

● డీడబ్ల్యూవో ముషాహిదా బేగం

మానవపాడు, జనవరి 9: ప్రతిఒక్క బాలబాలికలను చదువుకునేందుకు బడికి వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డీడబ్ల్యూవో ముషాహిదా బేగం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలబాలికలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ముషాహిదా బేగం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పౌష్టికాహారాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే ప్రతిఒక్కరికీ పౌష్టికాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు, ఎస్సై రాము, సీడీపీవో సుజాత తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు చేయాలి

కొత్తకోట, జనవరి 9 : కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల కోసం సంక్షేమ పథకాలను వెల్ఫేర్ బోర్డు నిధుల ద్వారా అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరు రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని అంబాభవాని తాపీ కార్మిక సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కొత్త పథకాలను ఏర్పాటు చేయాలని, 60 ఏండ్లు నిండిన భవన కార్మికులకు రూ. 6వేల పింఛన్ అమలు చేయాలని, డిగ్రీ ,ఆపై చదువుకున్న భవన నిర్మాణ కార్మికులకు పిల్లల చదువులకు స్కాలర్ షిప్‌లు ఇవ్వాలన్నారు. వెల్ఫేర్ బోర్డులో రూ.4,750కోట్లు నిధులు ఉన్నాయని, ఈ నిధులను కార్మికుల కోసం ఖర్చు పెట్టాలన్నారు. సమావేశంలో జిల్లా సీఐటీయూ కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, నిక్సన్, శ్రీను, కురుమూర్తి, నరేశ్, శాంతన్న, నరేశ్, రాజు, ఆంజనేయులు, రాములు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న చెరుకు ట్రాక్టర్: వ్యక్తి మృతి

కొత్తకోట, జనవరి 9 : బైక్‌ను ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలకేంద్రం సమీపంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకున్నది. ఎస్సై కథనం ప్రకారం మదనాపురం మండలం రామన్‌పాడు గ్రామానికి చెందిన లంబాడి శ్రీను (35) పని నిమిత్తం బైక్‌పై కొత్తకోటకు వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా చెరుకు ట్రాక్టర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాలల హక్కులపై అవగాహన

మల్దకల్, జనవరి 9 : మండలంలోని తాటికుంట ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం బాలల పరిరక్షణ కమిటీ, మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి సురేశ్ మాట్లాడుతూ బాల్యం పిల్లల హక్కు అని, వారందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలన్నారు. అదే విధంగా విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యం పెట్టుకొని చదివి జీవితంలో గొప్పస్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరేశ్, హెచ్ఎం లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.

సంఘ సంస్కర్త షేక్ ఫాతిమా

వనపర్తి టౌన్, జనవరి 9 : సంఘ సంస్కర్త, దేశ మొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా అని ఉద్యోగ ప్రజా సంఘాల నేతలు అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ, మైనార్టీ జూనియర్ కళాశాలలో వేర్వేరుగా షేక్ ఫాతిమా జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా వాగ్గేయకారుడు రాజరాంప్రకాశ్, కవి పండితులు గిరిరాజాచారి, వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నర్సింహాశర్మ, ప్రజా సంఘాల నాయకులు దేవన్న, బాలేమియా, డప్పు నాగరాజు, పరమేశ్వరాచారి, మాధవాచారి, రమేశ్, శంకర్, కళాశాల అధ్యాపకులు జనార్దన్ గౌడ్, సుమేరా బేగం, జీవనజ్యోతి, రాధ, బాలీశ్వరి, శ్వేత ఉన్నారు.

అపరాధ రుసుముతో ఫీజు చెల్లించాలి

వనపర్తి టౌన్, జనవరి 9 : మార్చి 18వ తేదీ నుంచి జరుగనున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు అపరాధ రుసుముతో ఈ నెల 10లోగా పరీక్ష ఫీజు చెల్లించాలని జిల్లా పరీక్షల సంచాలకులు గణేశ్‌క